# మహానది

MAHANADI TELUGU DAILY

RNI No. TELTEL . 12/48343

రంగారెడ్డి | సంపుటి : 4 | సంచిక : 345 | | ఎడిటర్ : మామిడి సోమయ్య | సోమవారం | మార్చి | 16 | 2026 పేజీలు : 8 వెల : రూ.2.00


## రానున్న 3 రోజులు తేలికపాటి వర్షాలు

అమరావతి: రాష్ట్రంలో రానున్న మూడు రోజులు ఓవైపు ఎండలు, మరోవైపు మేఘావృతమై విభిన్న వాతావరణం నెలకొన్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ద్రోణి, నైరుతి దిశ నుంచి వీచే గాలుల ప్రభావంతో సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని సంస్థ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఆకస్మిక వర్షాలతో పడే పిడుగుపాటు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించింది.

## మోగిన ఎన్నికల నగారా..

## నాలుగు రాష్ట్రాల్లో పోలింగ్...

### బంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటించిన భారత ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ,మార్చి,15:** దేశంలో మళ్లీ ఎన్నికల హడావుడి మొదలుకానుంది. బంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీలను భారత ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు ఆదివారం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటు చేసి షెడ్యూల్ అనౌన్స్ చేశారు. తమిళనాడు (234), పశ్చిమ బెంగాల్ (294), కేరళ (140), అస్సాం (126)తోపాటు పుదుచ్చేరి (30) రాష్ట్రాల్లో మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. పుదుచ్చేరితోపాటు నాలుగు రాష్ట్రాల శాసనసభల పదవీకాలం మే, జూన్‌ల లో వేర్వేరు తేదీల్లో ముగియనుంది. ఈ రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తి చేసిన ఎన్నికల సంఘం. క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లోనూ ఇటీవల పర్యటించింది. "ఎన్నికలు జరిగే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో పర్యటించాం. ఎన్నికల షెడ్యూల్‌కు ముందు పార్టీల నేతల సలహాలు స్వీకరించాం. జిల్లా ఎలక్టోరల్ అధికారులు, ఎస్పీలు, ఐజీలు, డీఐజీల తోనూ భేటీ జరిగింది. చీఫ్ ఎలక్టోరల్ అధికారులు, సీఎస్‌లు, డీజీపీలు, నోడల్ అధికారుల తోనూ భేటీ జరిగింది. ఎస్ఐఆర్‌కు సంబంధించి బీఎల్‌వోలకు మౌలిక సదుపాయాలు కల్పించాం. పారదర్శక, నిష్పాక్షికంగా ఎన్నికల కోసమే ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నారు.

## నేటి నుంచి తెలంగాణ...

# బడ్జెట్ సమావేశాలు



- ఈ నెలాఖరు వరకు అసెంబ్లీ!
- నేటి నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రసంగం
- సమావేశాల నిర్వహణపై అధికారులు, కార్యదర్శులతో గుత్తా సుఖేందర్ రెడ్డి, గడ్డం ప్రసాద్ సమావేశం

**హైదరాబాద్,మార్చి,15:** ఇవాళ్టి నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. నేడు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రసంగించనున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇప్పటికే గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసి అసెంబ్లీ ఉభయసభల్లో ప్రసంగించేందుకు అవసరమైన సమాచారం అందించడం సహా సభలకు ఆహ్వానించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్, మండలి ఛైర్మన్ విడివిడిగా బీఏసీ సమావేశాలు నిర్వహిస్తారు. అందులో బడ్జెట్ సమావేశాలు ఎన్ని పని దినాలు నిర్వహించాలి? ఏ అంశాలు చర్చించాలన్న అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఈనెల20న ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర వార్షిక పద్దు ప్రవేశపెడతారు. విజన్-2047 లక్ష్యాలనుదృష్టిలో ఉంచుకొని బడ్జెట్ ప్రవేశపెడతామని ఇప్పటికే భట్టి స్పష్టం చేశారు.

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యం లోవాస్తవిక పద్దు ప్రవేశపెట్టే దిశగా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ, వృథా వ్యయాన్ని తగ్గించేందుకు ప్రత్యేకదృష్టి సారిస్తోందన్నారు. బడ్జెట్ సమావేశాలుకావడంవల్ల ఎక్కువ రోజులు జరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**సమావేశాలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు:** బడ్జెట్ సమావేశాలు అత్యంత ముఖ్యమైనవని, ఎక్కువ రోజులు జరగడంతో పాటు ఎక్కువ సమయం పాటు జరుగుతాయని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌లు పేర్కొన్నారు. సభ లోపల, బయట కూడా ప్రశాంత వాతావరణం ఉంటేనే సమావేశాలు సాఫీగా జరుగుతాయని వారు స్పష్టం చేశారు. అనుకోని సంఘటనలు, అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వానికి, శాసనసభకు మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని అధికారులకు, శాసనసభ,మండలి కార్యదర్శులకు సూచించారు. సమావేశాలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# ఇజ్రాయిల్‌పై విరుచుకుపడిన ఇరాన్

### దూసుకొచ్చిన క్షిపణులు, డ్రోన్లు - ప్రాణభయంతో పరుగులు తీసిన జనం



**న్యూఢిల్లీ,మార్చి,15:** మధ్యప్రాచ్యంలో యుద్ధం 16వ రోజుకు చేరుకుంది. దాడులు, ప్రతి దాడులతో ఆ ప్రాంతం అట్టుడికిపోతోంది. అమెరికా, ఇజ్రాయిల్ దళాలు ఇరాన్‌లోని సెంట్రల్ ఇస్ఫహాన్ రాష్ట్రంపై క్షిపణి దాడులు జరిపాయి. ఫ్యాక్టరీలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు జరిపామని పేర్కొన్నా... జనావాసాలపై సైతం బాంబుల వర్షం కురిపించాయి. కనీసం పదిహేను మంది ప్రాణాలు కోల్పోయారు. వైమానిక దాడుల తర్వాత ఇస్ఫహాన్ నగరంలో దట్టమైన పొగలు వ్యాపించాయి. అటు ఇరాన్ కూడా ఇజ్రాయిల్ పైన, సౌదీ అరేబియా, కువైట్‌లోని అమెరికా స్థావరాల పైన దాడులు జరిపింది. గత 24 గంటల కాలంలో ఇరాన్ జరిపిన దాడులలో 108 మంది గాయపడ్డారని ఇజ్రాయిల్ తెలిపింది. దక్షిణ ప్రాంతం వైపు వచ్చి పడుతున్న క్షిపణులను అడ్డుకునేందుకు ఇజ్రాయిల్ గగనతల రక్షణ వ్యవస్థలు ప్రయత్నించాయి. ఇప్పటి వరకూ ఇరాన్ దాడులలో మూడు వేల మందికి పైగా ఆస్పత్రుల పాలయ్యారని ఇజ్రాయిల్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ చెప్పింది. ఇరాన్ ప్రయోగించిన నాలుగు డ్రోన్లను రియాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో అడ్డుకున్నామని సౌదీ అరేబియా తెలియజేసింది. గత నెల 28 నుంచి సౌదీలోని ఇంధన మౌలిక సదుపాయాలు, అమెరికా ఆస్తులు, సైనిక స్థావరాలు, పట్టణ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులు చేస్తోంది. యుఎఇలో అమెరికాకు చెందిన అల్-ధఫ్రా వైమానిక స్థావరంపై ఇరాన్ పది క్షిపణులను ప్రయోగించింది. యుఎఇలోని ఫుజైరా ఓడరేవు వద్ద దట్టమైన పొగలు వ్యాపించాయి. యుఎఇ పైనే 33 డ్రోన్లు, తొమ్మిది బాలిస్టిక్ క్షిపణులను ఇరాన్ ప్రయోగించింది.

### బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఫాంహౌజ్‌లో

# డ్రగ్స్ పార్టీ కలకలం..?

## ఎంపీ సహా ఆరుగురికి పాజిటివ్..!



**హైదరాబాద్,మార్చి,15:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫాంహౌజ్‌లో డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. పార్టీలో పాల్గొన్న 11 మందిలో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. వారిలో తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు ఏపీలోని ఏలూరు ఎంపీ మహేశ్ కుమార్ యాదవ్ కూడా ఉండటం చర్చనీయాంశమైంది. శనివారం రాత్రి పోలీసులు సోదాలకు వెళ్లిన సమయంలో 11 మందిలో ఒకరు తుపాకీతో గాల్లోకి కాల్పులు జరపడం విస్మయానికి గురి చేసింది.

**హాజరైన 11 మంది :** నగర శివారు మొయినాబాద్‌లో ఈగల్ బృందం చేసిన దాడుల్లో ప్రజా ప్రతినిధులు ఏర్పాటు చేసుకున్న ఓ డ్రగ్స్ పార్టీ భగ్నం అయ్యింది. అజీజ్‌నగర్‌లో తాండూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికి చెందిన ఫాంహౌజ్ ఉంది. అందులో శనివారం సాయంత్రం నుంచి ఆయన పార్టీ ఏర్పాటు చేశారు. ఈ పార్టీలో పైలెట్ రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేశ్ రెడ్డి, ఏపీలోని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్, దిల్లీకి చెందిన వ్యాపారవేత్త నమిత్ శర్మ, హైదరాబాద్ పుప్పాల గూడకు చెందిన మొరవినేని రమేశ్, మణికొండకు చెందిన ప్రైవేట్ ఉద్యోగి వరమచనేని శ్రవణ్ కుమార్, నానక్‌రామ్ గూడకు చెందిన వ్యాపారవేత్త నల్లపనేని విజయ కృష్ణ, పుప్పాలగూడకు చెందిన వ్యాపారవేత్త తిరువీధుల అర్జున్ రెడ్డి, వికారాబాద్ కు చెందిన సిలివెరి శరత్‌కుమార్, బెంగళూరుకు చెందిన న్యాయవాది కౌషిక్ రవి, ఫిల్మ్‌నగర్‌కు చెందిన గృహిణి ప్రియాంక రెడ్డి ఉన్నారు.

# కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమా?

### - టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సవాల్




**హైదరాబాద్,మార్చి,15:** మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన బృందం సమాధానం చెప్పాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజం కోసమే 'ఈగల్' బృందం దాడులు చేస్తోందని, ఇందులో ఎలాంటి రాజకీయం లేదని స్పష్టం చేశారు. "కేటీఆర్, ఆయన అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయి. అవసరమైతే డ్రగ్స్ పరీక్షలకు కేటీఆర్ సిద్ధంకావాలి.

అసెంబ్లీ సమావేశాల సమయం లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరం పరీక్షలు చేయించుకుందాం" అని ఆయనసవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్‌రహిత తెలంగాణ కోసం కృషి చేస్తున్నారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోయిందని ఆరోపించారు.

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...

## కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్



**హైదరాబాద్,మార్చి,15:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

### ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని

# ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్



**హైదరాబాద్,మార్చి,15:** ముస్లిం సమాజ సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ శక్తులు మతాల పేరిట సమాజాన్ని విభజించి, ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. "ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా నిలబడదాం" అని రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషంగా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. "మనం సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలి.

దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే అన్ని మతాల వారు ఐక్యంగా ఉండాలి. కొందరు మన మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ముస్లిం సమాజానికి ఇచ్చిన పదవులను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మహ్మద్ అజారుద్దీన్‌కు కేబినెట్ మంత్రిపదవి, సీనియర్ నేత మహ్మద్ అలీ షబ్బీర్‌కుప్రభుత్వ సలహాదారు పదవితో పాటు, ఎనిమిది మంది మైనారిటీ నేతలకు కార్పొరేషన్ పదవులు ఇచ్చామని తెలిపారు.

## గ్యాస్ టెన్షన్ వద్దు.. 29 రాష్ట్రాల్లో వాణిజ్య గ్యాస్ సిలిండర్ల పంపిణీ షురూ!



**న్యూఢిల్లీ,మార్చి,15:** దేశవ్యాప్తంగా వంటగ్యాస్ సరఫరాపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. 29 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాతా శర్మ శనివారం వెల్లడించారు. గ్యాస్ సిలిండర్ల నిల్వ, నల్లబజారు విక్రయాలను అరికట్టడానికి దేశవ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు, దాడులను ముమ్మరం చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

దేశంలో గృహావసరాలకు సరిపడా వంటగ్యాస్ నిల్వలు ఉన్నాయని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. స్టాక్ తగినంతగా ఉన్నప్పటికీ, కొందరు అనవసరంగా ముందస్తు బుకింగ్‌లు చేస్తున్నారని, దీనివల్ల సరఫరా వ్యవస్థపై అనవసర ఒత్తిడి పడుతోందని సుజాతా శర్మ తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని ఆమె కోరారు.

# సామాన్యుడికి భారంగా మారిన గ్యాస్ బండ

## గ్యాస్ ఏజెన్సీలు కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయా..?



**బయ్యారం,మహానది న్యూస్, మార్చి 15:** అంతర్జాతీయ యుద్ధ మేఘాలు సామాన్యుడి వంటగదిని అతలాకుతలం చేస్తున్నాయి. దేశంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ప్రభుత్వాలు ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం దానికి భిన్నంగా కనిపిస్తోంది. యుద్ధం పేరు చెప్పి గ్యాస్ డీలర్లు సాగిస్తున్న అక్రమ దందా ఇప్పుడు వినియోగదారులకు శాపంగా మారింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డీలర్లు కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తూ, గ్యాస్ సిలిండర్లను యథేచ్ఛగా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం మార్కెట్లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ అధికారిక ధర సుమారు 950 రూపాయలు ఉండాలి. కానీ, డీలర్లు 'స్టాక్ లేదు' అనే సాకుతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇదే సమయంలో అదనపు డబ్బులు చెల్లించే వారికి మాత్రం గుట్టుచప్పుడు కాకుండా సిలిండర్లు సరఫరా అవుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇది ఎంతమేర నిజము..?. ఫలితంగా 900 రూపాయలకు రావాల్సిన సిలిండర్, బ్లాక్ మార్కెట్లో డీలర్ల ఇష్టానుసారంగా ఎక్కువ ధరకు అమ్ముతున్నారా? వినియోగదారుల అసహాయతను పెట్టుబడిగా మార్చుకుని డీలర్లు భారీగా చేసుకుంటున్నారనే వాదన వినిపిస్తోంది. స్వయంగా మహానది దిన పత్రిక ప్రతినిధి గ్యాస్ బుకింగ్ రిఫిల్ ఐడి నంబర్1261501200008936. 13/03/26 న బుక్ చేస్తే బుకింగ్ నెంబర్ 908137 అదే రోజు డెలివరీ అయినట్టు గా చరవాణి లో చూపిస్తుంది. మరుసటి రోజు 14 వ తారీఖున అకౌంట్ లో మూడు వందల రూపాయలు జమ కూడా అయ్యాయి..కానీ సిలిండర్ మాత్రం వినియోగదారుడికి చేరలేదు.అతను మళ్ళీ బుక్ చెయ్యాలి అంటే నెల రోజుల వ్యవధి కావాలి. అంటే ఇప్పుడు ఆ లబ్దిదారుడి పరిస్థితి ఏంటి? ఆ సిలిండర్ ఎటు పోయినట్టు..? ఏజెన్సీకి కాల్ చేసి అడిగితే లోడ్ వచ్చాక పంపిస్తాం అని చెప్పడం తన వంతు అయ్యింది. వినియోగదారుడు డబ్బు చెల్లించక పోతే ఖాతాలో ఎలా సబ్సిడీ జమ అయ్యింది? వాస్తవంగా కూడా సిలిండర్ రాలేదు అతను డబ్బు చెల్లించను లేదు.అంతేకాదు రెండు సంవత్సరాల నుండి వినియోగంలో లేని బుక్ ల నుండి కూడా గ్యాస్ ఆటోమాటిక్ గా వారికి తెలియకుండానే బుక్ అవుతుంది. కానీ వినియోగదారుడికి ఆ విషయం తెలియదు.ఏదో గ్యాస్ కొరత ఉందట కదా! ఎందుకైనా మంచిది బుక్ చేసుకుందాం అని బుకింగ్ కోసం ప్రయత్నం చేస్తే కిందటి నెలలోనే డెలివరీ అయ్యింది..మళ్ళీ నెల రోజులు ఆగాలి అనే మెసేజ్ రాగానే నేనెప్పుడు బుక్ చేశాను అని అవాక్కవడం వారి వంతు అయ్యింది. ఇలా ఎంత మంది సిలిండర్ లు పక్కదోవ పడుతున్నాయనే ఆగ్రహం జనాల్లో వస్తుంది.



### పండుగ పూట గ్యాస్ కష్టాలు..

రానున్న కొద్దీ రోజుల్లో ఉగాది, రంజాన్ వంటి పండుగలు వరుసగా వస్తుండటంతో ప్రజల్లో ఆందోళన మొదలైంది. పండుగ పూట పిండివంటలు, ప్రత్యేక భోజనా ల తయారీకి గ్యాస్ వినియోగం సా ధారణం కంటే ఎక్కువగా ఉంటుంది. సరిగ్గా ఇలాంటి సమయాన్నే డీలర్లు తమ లాభాల కోసం వాడుకుంటు న్నారు. "పండుగకు గ్యాస్ దొరుకు తుందో లేదో" అన్న భయంతో ప్రజలు ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ లోపించడం వల్లే డీలర్లు ఇంతలా రెచ్చిపోతు న్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రాయితీ సిలిండర్లు జిల్లాలో పక్కదారి పడుతున్నాయి. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లను వాణిజ్యానికి ఉపయోగిస్తున్నారు. కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్లు, ఫాస్ట్ఫుడ్ సెంటర్లు, చిరుతిళ్ల వ్యాపారులు, చాయిబండ్లు, కెఫేల్లో యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. ఇలా ప్రభుత్వ రాయితీ పక్కదారి పడుతున్నా... అధికారులు స్పందించడం లేదనే విమర్శలు ఎక్కువవుతున్నాయి.వినియోగదారుడు గ్యాస్ బుక్ చేసుకొన్నప్పుడు కొందరు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గొలుసుకట్టు విధానంలో డెలివరీలు చేస్తున్నారు. బుక్ చేసిన రోజు కాకుండా రెండో రోజు ఇస్తున్నారు. ఆ సమయంలో లబ్ధిదారుడికి ఇచ్చే సిలిండర్ బ్లాక్ అమ్ముకుంటున్నారా?. అలా మరొకరు బుక్చేసినదాన్ని మొదట బుక్ చేసిన లబ్ధిదారుడికి అందజేస్తూ అక్రమ దందాకొనసాగిస్తున్నారా?. బ్లాక్లో అమ్ముకుంటూ అదనంగా ఒక్కో సిలిండర్కు అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఏడాదిలో 12 సిలిండర్ల కన్నా తక్కువ వినియోగించే వారిని గుర్తించి డీలర్లు అక్రమ దందాకు తెరలేపుతున్నారు అని నమ్మే పరిస్థితి దాపురించింది. పౌరసరఫరాల అధికారులు ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. ఫిర్యాదు వస్తే తప్ప స్పంది ంచడం లేదు. దీంతో అక్రమదందా జోరుగా సాగుతోంది. మరోవైపు గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు గొలుసుకట్టు విధానంలో అక్రమ దందాకు తెరలేపుతున్నారు. వినియోగదారుల నుంచి డెలివరీ ఛార్జీల పేరిట కొందరు సిలిండర్ తెచ్చే వ్యక్తులు వసూలుకు పాల్పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు ఎక్కువవుతున్నాయి.

# కాంగ్రెస్ అంటేనే హిందూ వ్యతిరేక పార్టీ

- ఎమ్మెల్యే సామేల్ వ్యాఖ్యలను ఖండించిన వీహెచ్ పీ నేత బాలస్వామి
- వేదమంత్రాలను అవమానించిన ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలి
- హిందువులకు కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలి
- అంబేద్కర్ పేరు చెబుతూ రాజ్యాంగాన్ని మోసం చేసిన క్రిస్టియన్ సామేల్ ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలి
- కులాల మధ్య.. మతాల మధ్య విద్వేషాలను రగిలించిన ఎమ్మెల్యే పై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాల డిమాండ్

**హైదరాబాద్, మహానది న్యూస్, మార్చి 15:** పురోహితులు వేదమంత్రాలను పఠిస్తూ నిర్వహించే పూజా విధానాలు హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైనవని, అలాంటి పవిత్ర వేదమంత్రాలను అబాసుపాలు చేసేలా కాంగ్రెస్ పార్టీ నివేదికను ఉటంకిస్తూ ఎమ్మెల్యే మందుల సామేలు చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి తీవ్రంగా ఖండించారు.భారతీయ సంస్కృతిలో వేల సంవత్సరాల చరిత్ర కలిగిన వేదాలు, వేదమంత్రాలు కేవలం ఆధ్యాత్మిక సంపద మాత్రమే కాదు, దేశపు సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు కూడా. అలాంటి పవిత్ర సంప్రదాయాలపై ప్రజాప్రతినిధి స్థాయిలో ఉన్న వ్యక్తి అవమానకర వ్యాఖ్యలు చేయడం బాధాకరమేకాకుండా



ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు సమాజంలో సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉండాలి. కానీ ఎమ్మెల్యే శామ్యూల్ వ్యాఖ్యలు సమాజంలో మతపరమైన విభేదాలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని, ఇటువంటి వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ పరిరక్షణలో ఉన్న మత స్వేచ్ఛకు కూడా విరు ద్ధమని బాలస్వామి అభిప్రాయ పడారు. హిందూ సంప్రదాయాలు, వేద మంత్రాలు, పూజా విధానాలను అవమానించేలా మాట్లాడటం ద్వారా కోట్లాది హిందువుల విశ్వాసాలను అవహేళన చేసినట్లవుతుందని ఆయన అన్నారు.

అందువల్ల ఎమ్మెల్యే సామేల్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటువంటి మతవ్యతిరేక వ్యాఖ్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం రాజ్యాంగపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మతపరమైన భావోద్వేగాలను కించపరిచేలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే సామాజిక సామరస్యాన్ని కాపాడగలమని ఆయన స్పష్టం చేశారు.హిందూ సంప్రదాయాలపై అవమానకర వ్యాఖ్యలు చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహి ంచబోమని, అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసనలు చేపట్టడానికి కూడా వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

### ఖైరతాబాదు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

# మోత రోహిత్ ముదిరాజ్‌కు సన్మానం

**అంబర్ పేట, మహానది న్యూస్,16:** ఖైరతాబాదు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ జన్మనం సందర్భంగా ఆయనను నగర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున సన్మానించారు. ఈ సందర్భంగా గోల్నాక డివిజన్ అధ్యక్షుడు రామ్ మోహన్, విజ యిత రెడ్డి,ఎస్. హరినాథ్ రెడ్డి, జి.బి. శ్యామ్ రావు, చి. మురళీ కృష్ణ తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి గోల్నాక లో సత్కరించారు.



# 21న మా భగవతి విశాల్ జాగరణ్



### -మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్

**హైదరాబాద్, మహానది న్యూస్, మార్చి 15:** సనాతన సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా, దైవిక రక్షణ, కుటుంబాల ఆశీర్వాదం కోసం ప్రేమ,కరుణ, భక్తి,ధర్మం వంటి విలువలను పెంపొందించేందుకు హైదరాబాద్, నాంపల్లి, ఎక్షిబిషన్ గ్రౌండ్స్‌లో 2026, మార్చ్ 21న "మా భగవతి విశాల్ జాగరణ్" ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్, హైదరా బాద్ కోర్ కమిటీ సభ్యులు రామ్‌కిషన్ అగర్వాల్, అంజనీ కుమార్ అగర్వాల్, రాకేష్ నర్సింగ్‌పురియా, సంజయ్ అగర్వాల్, ధీరజ్ అగ ర్వాల్, మనీష్ అగర్వాల్, పురుషోత్తం అగర్వాల్, ముఖేష్ అగర్వాల్, రాకేష్ జలాన్, సూర్యకమల్‌జి పుత్రా, అంజనీ కుమార్ సరోగి, లు ప్రకటించారు. హైదరాబాద్, నాంపల్లి, ఎక్షిబిషన్ గ్రౌండ్స్‌లో ఆదివారం "మా భగవతి విశాల్ జాగరణ్" ఏర్పాట్ల లో భాగంగా వారు భూమిపూజ నిర్వహించి అనంతరం జరిగిన విలేఖరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ మార్చ్ 21 న సాయంత్రం ఏడు గంటలకు ప్రముఖ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం "మాభగవతివిశాల్ జాగరణ్" ప్రారంభమౌతుం దని, జోధ్‌పూ ర్ కు చెందిన ప్రముఖజాతీయవాద గాయకుడు ఛోటూ సింగ్ రావ్నా న్యూఢిల్లీ కు చెందిన ప్రముఖ భజన గాయకుడు సుమిత్ సైని, హైదరాబాద్‌కు చెందిన ప్రధాన భజన గాయకుడు భజన సామ్రాట్ మురారి దహిమా తదితరులు పూజలో భాగంగా భజనలు మరియు భక్తి గీతాలు ఆలపిస్తారని వారు తెలిపారు.

సుమారు 20,000 మంది భక్తులు హాజరవుతారని, ఉచిత ప్రవేశం, ఫలహారాలుమరియు విందు, 'ప్రసాదం' జాగర ణకు హాజరయ్యే భక్తులకుఉచితంగా పంపిణీ చేయబడుతుందని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్రమంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు తదిత రులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారని వారు తెలిపా రు. తల్లి భగవతి ఆస్థానంలో అఖండ జ్యోతి, మహాసభ, అతీంద్రియ దర్శనం, భజన గంగా,మాత నిధి, తారా రాణి కథ, ఆర్తి వంటివి జరుగుతాయని, భక్తులందరూ తమ కుటుంబ సభ్యులతో, సన్నిహితులతో కలిసి వచ్చి తల్లి భగవతి ఆశీస్సులకు పాత్రులు అయి వారి జీవితాన్ని విజయవంతం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు.

### వైశ్య అచీవర్స్ అవార్డ్స్ లోగోను వినియోగిస్తే

# చట్టపరంగా చర్యలు తీసుకుంటాం

### -వైశ్య అచీవర్స్ అవార్డ్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ రాజు మడిపడిగె

**హైదరాబాద్, మహానది న్యూస్,మార్చి15:** వైశ్య అచీవర్స్ అవార్డ్స్ లోగోను కొంత మంది అనధికారికంగా వినియోగించడంపై ఆ సంస్థ వ్యవస్థాపకులు, చైర్మన్ రాజు మడిపడిగె తీవ్ర అభ్యంతరం తెలిపారు. వైశ్య అచీవర్స్ అవార్డ్స్ లోని కొంతమంది డైరెక్టర్లు సంస్థ నుంచి బయటకు వెళ్ళి సంస్థ పేరును, లోగోను అనధికారికంగా వినియోగిస్తూ తనపైనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.



నరేష్ మేడ, డాక్టర్ నీలిమ, డాక్టర్ కళ్యాణి గుడుగుంట్ల, శివకుమార్ పబ్బిశెట్టి, సునీల్ మాథంశెట్టి, ఆనంద్ వుప్పుగండ్ల, సంతోష్ చేగు, డాక్టర్ జగన్నాథ్ జైన, సతీష్ యెల్లో, అనూఫ్ కుమార్ లు వైశ్య అచీవర్స్ అవార్డ్స్ (విఎఎ) బ్రాండ్ లోగోను, విఏఏ పేరును తమ అనుమతి లేకుండా వినియోగిస్తున్నారని, అలాంటి వారిపట్ల సభ్యులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సంస్థకు తామే కొత్త యాజమాన్యమని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను, వాటాదారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఈ విషయమై అనధికారికంగా లోగోను వినియోగిస్తున్న 10 మందిపై నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వైశ్య అచీవర్స్ అవార్డుల పేరుతో రాబోయే రోజుల్లో వీరు చేపట్టే కార్యక్రమాలపై స్టే విధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

లోగోను తమ అనుమతి లేకుండా వినియోగిస్తే వారిపై చట్టపరంగా, న్యాయపరంగా తగు చర్యలు తీసుకుంటామని రాజు మడిపడిగె హెచ్చరించారు.

# వలసదారులపై ట్రంప్ కొత్త అస్త్రం...!

జన్మతః కాకుండా చట్టసమ్మత ప్రక్రియల ద్వారా అమెరికన్ పౌరులైన కొందరు విదేశీయుల పౌరసత్వాలను రద్దుచేయాలని డొనాల్డ్ ట్రంప్ సర్కారు యోచిస్తోంది. వలసలపై ఉక్కుపాదం మోపే క్రమంలో ఈ కొత్త చర్య తీసుకోవాలని చూస్తోంది. ఇతర దేశాలలో జన్మించినా వృత్తిరీత్యా కానీ, ఇతర చట్టబద్ధ మార్గాల్లో కానీ కొన్నేళ్లపాటు అమెరికాలో నివసించి గ్రీన్ కార్డు పొందినవారు, దీన్ని సహజీకరణ ప్రక్రియ అంటారు. ఇలాంటి సహజీకృత పౌరులు పౌరసత్వం కోసం పెట్టిన దరఖాస్తులలో పొరపాట్లు చేసినా, మోసానికి పాల్పడినా పౌరసత్వం రద్దవుతుంది. ప్రస్తుతం అమెరికాలో సహజీకృత పౌరులైన విదేశీ సంతతి వారి సంఖ్య 2.6 కోట్లని న్యూయార్క్ టైమ్స్ పత్రిక తెలిపింది.



### పెన్నియార్ నది వివాద పరిష్కారానికి

# ట్రిబ్యునల్ సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: పెన్నియార్ నది వివాదాన్ని చట్టబద్ధంగా పరిష్కరించేందుకు ట్రిబ్యున ల్‌ను నియమించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతర్ రాష్ట్రాల మధ్య నదీ వివాదాన్ని పరిష్కరించేందుకు నెలలోగా ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం కేంద్రానికి ఉత్తర్వులు జారీ చేసింది. తమిళనాడు దాఖలు చేసిన ఫిర్యాదును కేంద్రం రాజ్యాంగ ట్రిబ్యునల్ ఎదుట ఉంచవచ్చని ధర్మాసనం ఆదేశించింది.పెన్నియార్ నదీ ప్రవాహ దిశను మార్చే విధంగా కర్ణాటక ప్రభుత్వం డ్యామ్‌లను నిర్మించడాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు ప్రభుత్వం 2018లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది.



తమిళనాడు ప్రజలకు నష్టం కలిగేలా పెన్నియార్ నది నీటిని వినియోగించే హక్కు కర్ణాటక ప్రభుత్వానికి లేదని పిటిషన్‌లో పేర్కొంది. అంతర్‌రాష్ట్రాల నదీ ప్రవాహ జలాలు జాతీయ ఆస్తి అని, కేవలం ఒక్క రాష్ట్రానికే యాజమాన్య హక్కులు చెందవని తమిళనాడు ప్రభుత్వం వాదించింది. నదీ జలాలపై 1982 ఒప్పందం "చెల్లుబాటు అయ్యేది మరియు కట్టుబడి" ఉండాలని పేర్కొంది. నదిలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నీటిని అందించే వాగులు, ఉపనదులు మరియు ఇతర ప్రవాహాలు కూడా ఉన్నాయని తమిళనాడు పేర్కొంది.


## అఖిల్ వదిలేసిన స్క్రిప్ట్..

# ఈ హీరో దగ్గరకు వచ్చిందా?



టాలీవుడ్ లో హీరోలు, దర్శకుల మధ్య కథలు మారడం కొత్త విషయం కాదు. ఒక హీరో కోసం సిద్ధం చేసిన స్క్రిప్ట్ మరో హీరో దగ్గరకు వెళ్లి సినిమాగా రూపుదిద్దుకున్న సందర్భాలు గతంలో కూడా ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు మళ్లీ అలాంటి సీన్ రిపీట్ అవుతున్నట్లు టాక్ విని పిస్తోంది. యంగ్‌హీరో అక్కినేని అఖిల్ కోసం అనుకున్న కథ.. మరో యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ దగ్గరికి వెళ్లిందనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. డెబ్యూ డైరెక్టర్ అనిల్ కుమార్ ఒక కథను మొదట అక్కినేని అఖిల్‌ను దృష్టిలో పెట్టుకుని కొన్ని రోజుల క్రితం సిద్ధం చేశా రని తెలుస్తోంది. ఆ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై రూపొందించాలని చర్చలు జరిగినట్లు సమాచారం. కానీ కథ,కాన్సెప్ట్ పరంగా ఆసక్తికరంగా ఉ న్నప్పటికీ.. సినిమా బడ్జెట్ విషయ ంలోఅప్పట్లో కొన్ని సమస్యలు తలెత్తినట్లు వినికిడి. దీంతో సినిమా ముం దుకెళ్లలేదని టాక్. కానీ దర్శకుడు అనిల్ కుమార్ మాత్రం ఆ కథను వదిలేయకుండా కొన్ని మార్పులు చేసి మళ్లీ కొత్తగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే రీసెంట్ గా స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డతో గ్రీన్ సిగ్నల్ అందుకున్నారని టాక్ వినిపిస్తోంది. అదే సమయంలో ఇటీవల సిద్ధు..మూడు కొత్త ప్రాజెక్టుల ను లైన్‌లో పెట్టిన ట్లు వార్తలు వచ్చాయి. అందులో ఒకటి అనిల్ కుమార్ తో మూవీ అని వినికిడి. దీంతో సిద్ధు కోసం అనిల్ ఎలాంటి స్టోరీ రెడీ చేశారోనన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అఖిల్ రాసుకున్న కథలో మార్పులు చేర్పులు చేసి.. ఆ స్టోరీనే సిద్ధుకు నెరేట్ చేశారని తెలుస్తోంది. యూత్ లో మంచి క్రేజ్ ఉన్న ఆయన ఇమేజ్‌కు ఆ కథ సరిపోతుందని భావి స్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అందులో నిజమెంతో తెలియకపోయి నా.. ఇప్పుడు సోషల్ మీడియాలో వార్తలు మాత్రం వస్తున్నాయి. అదే సమయంలో సిద్ధు- అనిల్ సినిమాను సితార ఎం టర్టైన్మెంట్స్ బ్యానర్ పై యంగ్ ప్రొడ్యూసర్ నాగవంశీ నిర్మించే అవ కాశాలు ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్ ఇప్పటికే యువ హీరోలతో పలు విజయవంతమైన సినిమాలు నిర్మించిన సంగతి తెలిసిందే. సిద్ధుతో కూడా సక్సెస్ ఫుల్ ప్రాజెక్టులు రూపొందిం చింది. అందుకే ఆ కాంబి నేషన్‌పై కూడా ఆసక్తి పెరుగుతోంది. ఏదేమైనా సిద్ధుతో అనిల్ చేయ నున్నమూవీ కథ నిజంగా అఖిల్ కోసం రాసిందా? అదే స్క్రిప్ట్ ఇప్పుడు సిద్ధుదగ్గరికి వెళ్లిందా? లేక కొత్త ప్రాజెక్ట్‌గా తెరకెక్కు తుందా?అనే విషయాలపై త్వరలో స్పష్టతవచ్చే అవకాశముంది.

# 'పెద్ది'కి మరింత బూస్ట్..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ లీడ్ రోల్స్ లో తెరకెక్కుతున్న విలేజ్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది మూవీపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సనా రూపొందిస్తున్న ఆ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మూవీ టీమ్ ప్రమోషన్లు స్పీడప్ చేస్తూ సినిమాపై ఉన్న అంచనాల ను మరింత పెంచుతోంది. పెద్ది చిత్రానికి సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తుండగా.. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ముఖ్యంగా తొలి సాంగ్ చికిరి సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. విడుదలైన కేవలం 13 గంటల్లో 32 మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. 24 గంటల్లోనే దాదాపు 46 మిలియన్ల వ్యూస్ సాధించి రికార్డు సృష్టించింది. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అత్యధిక వ్యూస్ సాధించిన సాంగ్స్ లిస్ట్ లో ఆ పాట ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. అంతేకాకుండా ఇటీవల విడుదలైన రెండో పాట రయ్ రయ్ రా రా కూడా ట్రెండింగ్ లో నిలుస్తోంది. విలేజ్ బీట్లతో, రెహమాన్ ప్రత్యేకమైన మ్యూజిక్ స్టైల్ తో రూపొందిన ఆ పాట ఆకట్టుకుంటోంది. అయితే సాంగ్స్ ను విడుదల చేయడమే కాకుండా, అవి ప్రేక్షకుల్లో మరింత పాపులర్ అయ్యేలా మూవీ టీమ్ ప్రత్యేక ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇప్పటికే చికిరి సాంగ్ ను గ్రాండ్ గా జరిగిన ఒక కాన్సర్ట్ లో ప్రదర్శించిన సంగతి తెలిసిందే.

# జబ్బల రవిక డిజైనర్ కోకలో మలైకా కెవ్వు కేక




బాలీవుడ్ సీనియర్ బ్యూటీ మలైకా అరోరా ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని సృష్టించుకుంది. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోల్లో తన స్టైలిష్ లుక్స్‌తో అభిమానుల గుండెల్లో మంటలు రేపుతోంది. ముఖ్యంగా ఆ జబ్బల రవిక (పఫ్ స్లీవ్ బ్లౌజ్), కాంబినేషన్ డిజైనర్ కోకలో మల్లా మెరిసిపోతున్న తీరు -కేక- పెట్టించేలా ఉంది. సాంప్రదాయ చీరక ట్టుకు మోడ్రన్ టచ్ ఇస్తూ మలైకా చేస్తున్న ఈ ఫ్యాషన్ ప్రయోగాలు నెటిజన్లను మంత్రముగ్ధ లను చేస్తున్నాయి. ఇది గౌరి అండ్ నైనిక డిజైనర్ శారీ. ప్రస్తుతం 52 ఏళ్ల వయసులో ఉన్నా కానీ..మలైకా తన ఫిట్‌నెస్‌తో నేటి తరం హీరోయిన్లకు గట్టి పోటీనిస్తోంది. వయసు అనేది కేవలం ఒక నంబర్ మాత్రమేనని నిరూపిస్తోంది. బికి నీలు, స్విమ్ వేర్లలో ఎంతటి గ్లామర్‌ను చిందిస్తుందో.. చీరకట్టు వంటి ట్రెడిషనల్ అవతారాల్లో అంతే హుందాతనాన్ని ప్రదర్శిస్తోంది. మలైకా ఫ్యాషన్ సెన్స్ నుండి నేటితరం నేర్చుకోవాల్సింది ఏమిటంటే.. బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా దుస్తులను ఎంపిక చేసుకోవడం.. ఏ రకమైన దుస్తులనైనా పూర్తి ఆత్మవిశ్వాసంతో ధరించడం. మలైకా వ్యక్తిగత జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కెరీర్ పరంగా ఏమాత్రం వెనకడుగు వేయలేదు. అర్బాజ్ ఖాన్‌తో వివాహ బంధం ముగిసినా.. ఆ తర్వాత అర్జున్ కపూర్‌తో ప్రేమాయణం బ్రేకప్ అయినా.. కుంగిపోకుండా తన కెరీర్‌పై దృష్టి సారించింది. వ్యక్తిగత బాధలను తన వృత్తిగత ఎదుగుదలకు అడ్డంకిగా మార్చుకోకుండా.. మరింత స్ట్రాంగ్‌గా నిలబడటం మలైకాలోని గొప్ప లక్షణం. ప్రస్తుతం ఈ బ్యూటీ తన ఫోకస్ అంతా కెరీర్, ఫిట్‌నెస్‌పైనే ఉంచుతూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తోంది. వెండితెరపై ఐటమ్ సాంగ్స్‌తో ఒకప్పుడు ఊపు ఊపిన మలైకా ప్రస్తుతం రియాలిటీ షోలకు జడ్జిగా రాణిస్తోంది. ఇండియాస్ బెస్ట్ డ్యాన్సర్, ఝలక్ దిఖ్లా జా, సూపర్ మోడల్ ఆఫ్ ది ఇయర్ వంటి పాపులర్ షోలలో జడ్జిగా వ్యవహరిస్తూ తన విలక్షణమైన శైలిని ప్రదర్శిస్తోంది. అలాగే తన సొంత షో -మూవింగ్ ఇన్ విత్ మలైకా- ద్వారా తన వ్యక్తిగత జీవితాన్ని ప్రేక్షకులతో పంచుకుంది. సినిమా ఆఫర్లు ఈ బ్యూటీని ఎందుకు వరించడం లేదనే చర్చ వస్తే.. మలైకాకేవలం స్పెషల్ సాంగ్స్ లేదా గెస్ట్ రోల్స్ కే పరిమితం కావడం.. పూర్తి స్థాయి నటిగా కంటే ఫ్యాషన్ ఐకాన్‌గా ఉండటానికే మొగ్గు చూపడం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ఇక మలైకా అరోరా కొత్త రిలేషన్ గురించి సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. అర్జున్ కపూర్‌తో విడిపోయిన తర్వాత ఈ భామ -స్ప్లిట్స్‌విల్లా ఙ6- ఫేమ్ సోరబ్ భేడీతో ప్రేమలో ఉన్నట్లు పుకార్లు షికారు చేశాయి. అయితే ఈ వార్తలపై సోరబ్ స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. తామిద్దరం కేవలం స్నేహితులమని ఒకరినొకరు బాగా నమ్ముతామని పేర్కొంటూ ఈ రూమర్లకు చెక్ పెట్టారు. మలైకా కూడా ప్రస్తుతం తన ఒంటరి జీవితాన్ని ఎంజాయ్ చేస్తూ కెరీర్‌పైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

# సినిమా



## క్లాసిక్ దర్శకుడితో దేవరకొండ

# కొత్త ప్రయాణం..!



టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. తాజాగా ఆయన లైనప్‌లోకి మరో ఆసక్తికరమైన పేరు వచ్చి చేరింది. తొలి చిత్రం -హాయ్ నాన్న-తోనే విమర్శకుల ప్రశంసలు అందుకుని, బాక్సాఫీస్ వద్ద క్లాసిక్ హిట్‌ను నమోదు చేసిన యువ దర్శకుడు శౌర్యువ్. తాజాగా ఇప్పుడాయన విజయ్ దేవరకొండకు ఓ అద్భుతమైన కథను వినిపించినట్లు సమాచారం. ఈ క్రేజీ కాంబినేషన్‌లో సినిమా సెట్ అయిందనే వార్త ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. శౌర్యువ్ మొదటి సినిమా -హాయ్ నాన్న-లో చూపించిన ఎమోషనల్ డెప్త్ , టేకింగ్ అందరినీ ఆశ్చర్యపరిచింది. తండ్రి-కూతుళ్ల అనుబంధాన్ని హృదయానికి హత్తుకునేలా తెరకెక్కించి తానో క్లాసిక్ డైరెక్టర్ అని నిరూపిం చుకున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ వంటి మాస్ - యూత్ ఫాలోయింగ్ ఉన్న హీరోని ఆయన ఏ విధంగా చూపిస్తారనే ఉ త్కంఠ అందరిలోనూ నెలకొంది. వీరిద్దరి కలయికలో వచ్చే సినిమా కచ్చితంగా ఒక కొత్త అనుభూతిని ఇస్తుందని విశ్లేషకులు భావిస్తు న్నారు. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా ఒక వినూత్నమైన కాన్సెప్ట్‌తో కూడిన ఎమోషనల్ యాక్షన్ డ్రామా గా ఉండబోతోంది. విజయ్ దేవరకొండ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా ఉంటూనే శౌర్యువ్ మార్క్ సున్నితమైన భావోద్వేగాలు ఈ కథలో ప్రధాన ఆకర్షణగా నిలవను న్నాయి. ఇప్పటికే కథా చర్చలు ముగిశాయని విజయ్ ఈ స్క్రిప్ట్ పట్ల చాలా ఎగ్జైటింగ్‌గా ఉన్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ విజయ్ కెరీర్‌లో మరో వైవిధ్యమైన చిత్రంగా నిలిచిపోవడం ఖాయం. ప్రస్తుతం విజయ్ దేవరకొండ రాహుల్ సాంకృత్యన్, రవి కిరణ్ కోలా వంటి టాలెంటెడ్ దర్శకులతో సినిమాలు చేస్తున్నారు. వాటి తర్వాత శౌర్యువ్ సినిమా సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ఒకవైపు మాస్ సినిమాలు చేస్తూనే మరోవైపు శౌర్యువ్ లాంటి దర్శకులతో క్లాసిక్ సినిమాలకు ప్రాధాన్యత ఇవ్వడం విజయ్ మారుతున్న ఆలోచనా విధానానికి నిదర్శనం. ఈ చిత్రం ద్వారా విజయ్ మళ్ళీ తనలోని ఎమోషనల్ యాక్టర్‌ను వెలికితీసే ఛాన్స్ ఉంది. ఈ ప్రాజెక్టును ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ నిర్మించడానికి సిద్ధంగా ఉందిట. త్వరలోనే ఈ సినిమాకు సంబం ధించినఅధికారిక ప్రకటన వెలువడనుంది. -హాయ్ నాన్న- తర్వాత శౌర్యువ్ చేస్తున్న రెండో సినిమా కావడంతో ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజయ్ దేవరకొండ అభిమానులు కూడా తమ హీరో నుండి ఒక హార్ట్ టచింగ్ మూవీ వస్తుందని ఆశిస్తున్నారు. ఈ కాంబో అనౌన్స్‌మెంట్ కోసం సోషల్ మీడియాలో రౌడీ ఫ్యాన్స్ అప్పుడే సందడి మొదలుపెట్టారు.

# ట్రెడిషనల్ లుక్ లో త్రిష..



వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా త్రిష - విజయ్ మధ్య స్నేహబంధం ఉన్నప్పటికీ ఏదో ఉందనే రూమర్స్ క్రియేట్ చేస్తూ వైరల్ చేస్తున్నారు.
దీనికి తోడు సోషల్ మీడియాలో ఎన్ని రూమర్స్ వస్తున్న సమయంలో త్రిష - విజయ్ ఇద్దరు కలిసి ఇటీవల ఒక పెళ్లి వేడుకలు మళ్లీ జంటగా కనిపించి రూమర్లకు మరింత ఆజ్యం పోశారు. అలా ఈ మధ్య వ్యక్తిగతంగా మరిన్ని విమర్శలు ఎదుర్కొంటుంది ఈ ముద్దుగుమ్మ. మొత్తానికి అయితే అనవసరపు మాటలను పట్టించుకోవడం అంటే సమయాన్ని వృధా చేసినట్టే అని త్రిష భావించినట్టు ఉంది. అందుకే కాబోలు ఇలా తన పని తాను చేసుకుంటూ మరింత సంతోషంగా గడుపుతోంది అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు పట్టుచీరలో సాంప్రదాయంగా ఆకట్టుకుంటున్న త్రిష..
ఇకపోతే ఎన్ని విమర్శలు వచ్చినా తనకేమీ పట్టనట్టు సోషల్ మీడియాలో బిజీగా మారిపోయింది. అందులో భాగంగానే ట్రెడిషనల్ లుక్ లో కనిపించి అభిమానుల హృదయాలు దోచుకుంది ఒక జ్యువెలరీ సంస్థ ప్రమోషన్ లో భాగంగా అం దమైన జ్యువెలరీని ధరించి పట్టుచీరలో సాంప్రదాయంగా మరింత మెరిసిపోయింది ఈ చెన్నై చిన్నది. కాటుక కళ్ళతో మైమరిపిస్తూ త్రిష తాజాగా షేర్ చేసిన ఈ ఇంస్టాగ్రామ్ ఫోటోలు మరింత వైరల్ గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతూ 40 దాటినా అందానికి కొదవలేదు అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే ఇక్కడ విశేషమేమిటంటే.. ముఖ్యంగా వ్యక్తిగతంగా ఎన్ని ఎఫైర్ రూమర్స్ ఎదుర్కొంటున్నప్పటికీ తాజాగా షేర్ చేసిన ఫోటోలలో త్రిష చాలా సంతోషంగా కనిపించడంతో నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



తెలుగు, తమిళ్ భాషల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న అతి కొద్దిమంది నటీమణులలో త్రిష గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఇండస్ట్రీకి వచ్చి రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా .. ఇప్పటికీ చెరగని అందంతో.. వరుస ఆఫర్లతో బిజీగా మారింది. ఇక అలాంటి ఈమె ఈ మధ్యకాలంలో స్టార్ సీనియర్ హీరోల చిత్రాలలో అవకాశాలు అందుకుం టూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.
ముఖ్యంగా నయనతారతో అప్పటికీ ఇప్పటికీ పోటీ పడుతోంది.
ఈ క్రమంలోనే మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర సినిమాలో హీరోయిన్గా నటించిన త్రిష.. ఈ ఏడాది సమ్మర్ కానుకగా ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉండగా మరొకవైపు కోలీవుడ్ హీరో విజయ్ తో రిలేషన్ లో ఉందనే వార్తలను విపరీతంగా ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఈ విషయంపై అటు కోలీవుడ్ దర్శక నిర్మాతలతో పాటు పలువురు నటులు కూడా వీరి బంధం పై కామెంట్లు చేస్తున్నారు. రాజకీయ నాయకులు కూడా ఈ విషయంలో తలదూర్చడంతో అటు విజయ్ ను రాజకీయంగా తొక్కేయడానికి త్రిషను అడ్డం పెట్టుకొని కామెంట్లు చేస్తున్నారు అనే వార్తలు తమిళ తంబీల నుంచి కూడా

## మిస్ బ్యూటిఫుల్ స్మైల్ నుంచి స్టార్ హీరోయిన్ గా..

త్రిష కెరియర్ విషయానికి వస్తే.. ప్రశాంత్ - సిమ్రాన్ కాంబినేషన్లో వచ్చిన జోడి సినిమాలో సిమ్రాన్ స్నేహితురాలి పాత్రలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్ర ద్వారా కెరియర్ మొదలుపెట్టిన త్రిష.. తెలుగులో తొలిసారి ప్రభాస్ హీరోగా వచ్చిన వర్షం సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో, నటనతో మెప్పించిన త్రిష.. ఆ తర్వాత ఎన్నో చిత్రాలలో నటించి స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకుంది . ఇండస్ట్రీలోకి రాకముందు అందాల పోటీలలో కూడా పాల్గొన్న ఈమె మిస్ చెన్నైగా ఎంపిక అయింది. ఆ తర్వాత మిస్ ఇండియా అందాల పోటీలలో కూడా పాల్గొనింది. పైగా మిస్ బ్యూటిఫుల్ స్మైల్ గా కిరీటాన్ని సొంతం చేసుకుంది త్రిష.

Pub ished & Owned by Mamidi Somaiah, H.No.3 2 92/27 to 276/506, Rock Town Co ony, B Nagar, Hyd, Rangareddy, Te angana 500068. Printed at E ora Printers, N Nagar, Industria Estate, Uppa , Rangareddy, Te angana. Editor Mamidi Somaiah. Ph No. 9 00933723.RNI No. TE TE . 12/48343